## ఆత్మసంభంధమైన కట్టడపురాయి నెం: 136

# ఎదిరించుడి

## (Resisting)

"కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించండి, అప్పుడు వాడు మీ యొద్దనుండి పారిపోవును". (యాకోబు 4:7).

గుర్తుంచుకోండి, దేవుని వాక్యము ఎక్కడైనను, ఏ సమయములో నైనను సాతానును ఓడిస్తుంది. "అది ఈలాగు వ్రాయబడి యున్నది. అది ఈలాగు వ్రాయబడి యున్నది". అని సరిగ్గా చెప్పుము. అది దానిని పరిష్కరిస్తుంది. సాతానుడు పారిపో వలసియున్నది. "అపవాదిని ఎదురించుడి, అప్పుడు వాడు మీయొద్ద నుండి పారిపోవును".

క్రీస్తుద్వారా మాత్రమే నీవు జీవమును కలిగియుండగవు. మరియు ఇప్పుడు ఆయన వాక్యము ఏమి చేస్తుంది? సాతానుని ఎదిరిస్తూ, మనము ఆయనతో సహవాసము చేయుచుండగా, అది మన ఆత్మసంభంధమైన శరీరమును, బలముగా నిర్మిస్తుంది. "బ్రెన్హాం సోదరుడా", నీవంటావు, "ఆయన వాక్యముతో సహవాసము చేయుట, అని నీవు చెప్పేది ఏమిటి?".

అవును, ఆయన వాక్యమై యున్నాడు. "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద యుండెను వాక్యము దేవుడై యుండెను. మరియు వాక్యము శరీరధారియై మన మధ్య నివశించాడు" (యోహాను 1:1-3, 14), మరియు మనము ఆయన శరీరమును తినవలసియున్నాము, అప్పుడు ఆయన శరీరము, ఆయన శరీరమై యున్నది, ఏలయనగా, ఆయన వాక్యమైయున్నాడు. ఆయన పరిశుద్ధ యోహాను 15:7 లో చెప్పాడు. "మీరు నాయందును (నా సహవాసములో), నా వాక్యము మీ యందును నిలిచియున్న యెడల, అప్పుడు మీకు ఏది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహించబడును". అక్కడే నీవు యున్నావు. అది నిజము. చూడండి, మీకు ఏది ఇష్టమో అడగండి.

నీవు ఏమి చేస్తావు? నీవు నీ దేహములో రోగనిరోధక శక్తిని నిర్మించు చున్నావు..... ఎవరోలోనికి వచ్చి ఇలా అంటారు. "ఓ, మా సంఘము కేకలు

వేయుటను నమ్మదు". చూడు, నీవు పైకి నిర్మించబడ్డావు. ఏమిటి? నీవు నీలో సహవాసమును కలిగియున్నావు; వాక్యము, మరియు నీవు దానినుండి రోగనిరోధక శక్తిని కలిగి యున్నావు. ఒక వెర్రి గుంపులోనికి వచ్చినట్లైతే, అది ఏమిటి? దానిలో అది వాక్యమును కలిగియుండలేదు. అప్పుడు అది తప్పు అని నీవు నిశ్చయతను కలిగియున్నావు. అది ఎంత యధార్థముగా కనబడినప్పటికి నేను లెక్క చేయను. అది వాక్యము కానట్లైతే, దానిని ఒంటరిగా విడువుము. (అది నిజము) దానిని ఒంటరిగా విడువుము. అది ఏమి చేస్తుందో నేను లెక్క చేయను. అది తప్పక వాక్యముతో పోల్చబడాలి.

శత్రువు వరదవలె వచ్చినపుడు, ఈ రోజున వచ్చుచున్నట్లుగా, దేవుడు ఏమి చేస్తానని "చెప్పాడు? దేవుని యొక్క వాక్యము దానికి వ్యతిరేకముగా ఒక ప్రమాణాన్ని లేపుతాడు. నీవు వారిలో ఒకడవా? అవునండి.

యాకోబు 4:7లో అపవాదిని ఎదిరించవలసినదిగా మనము నేర్పించబడ్డాము, అప్పుడు వాడు కేవలము దూరముగా నడిచి వెళ్ళుట కాదు, వాడు పారిపోతాడు. అపవాదిని ఎదిరించుడి. నీవు ఎలా అపవాదిని ఎదిరిస్తావు? మన ప్రధాన సైన్యాధిపతి మనకు చెప్పి చేయమన్న, అదే మార్గములో దేవుని యొక్క వాక్యమును తీసుకొనుము; ఆ విధముగానే నీవు దయ్యమును ఎదిరించగలవు, దేవుని వాక్యము ద్వారా అది ఎలా జరిగించబడియున్నదో మన ప్రధాన సైన్యాధిపతి చెప్పియున్నాడు. మంచిది.

ఇప్పుడు నేను దీనిని చెప్ప గోరుచున్నాను. ఆ పాత దయ్యము, ఇప్పుడు వాడు ఇత్తడిగా మారాడని అనుకొంటావా, వాడు ఒక చిన్న బిడ్డపైన దాడిచేస్తాడని నీవు అనుకొంటావా? దేనినైనా వాడు దాడిచేస్తాడుబీ వాడు. యేసుపై దాడిచేశాడు. వాడు ఆయనపైకి మూడు క్రూరమైన దాడులతో ఆయన పైకి వచ్చాడు (మత్తయి 4:1-11). అది నీకు తెలుసా? సాతాను ఒకసారి మాత్రమే దాడిచేయడు. వాడు నిన్ను ఒక రోగముతో దాడి చేస్తాడు. తరువాత వాడు తిరిగి వచ్చి మళ్ళీ దాడిచేసి ఇలా అంటాడు. "అద్భుతములు జరుగు దినములు జరిగిపోయినవి. నీవు స్వస్థపడలేవు, అక్కడ దానికి ఏదియులేదు". అది నిజమని నీకు తెలుసు? యేసుపై వాడు మూడు సార్లు దాడిచేశాడు. వాడి యొక్క అవిశ్వాసముతో మూడు క్రూరమైన దాడులతో వాడు యేసు మీదికి వచ్చాడు. యేసు వాక్యమై యున్నాడు. నిశ్చయముగా వాడు

దానిని నమ్మలేదు. "నీవు పలానా యైయుయునట్లైతే, నీవు పలానా యైయున్నట్లైతే". క్రూరమైన దాడులతో వాడు ఇక్కడకు వచ్చాడు, కొన్ని సార్లు శత్రువు అలా చేస్తాడు. వాడు వచ్చి అన్నాడు, "నీవు దేవుని కుమారుడవైతే, ఒక అద్భుతమును నాకు చూపించు, అది చేయబడుట నన్ను చూడనియ్యి "సోదరుడా, మూడు క్రూరమైన దాడులతో వాడు లోనికి ఎగిరి వచ్చాడు. నీవు పలానా యైయునట్లైతే",

యేసు, తన పరిపూర్ణ విశ్వాసముతో ఆయన చాలా వింతగా యున్నాడు. దయ్యము ఆయన చుట్టూ ఎక్కువ సేపు నిలబడలేదు. వాడు ఒక పెద్ద జ్ఞానయుక్తమైన ఆలోచనతో, అబద్ధమాడుచూ యేసుకు వ్యతిరేకముగా వాడు వచ్చినపుడు, వాడు కనుగొన్న దేమనగా ఒక పదివేల వోల్టుల కరెంటుతీగను, వాడు తాకినట్లయింది; అది తిరిగి వాడిని తిన్నగా వెనుకకు పేల్చివేసింది. అవునండి. మరియు ఆయనన్నాడు. "అది ఈలాగున వ్రాయబడియున్నది. మనిషి రొట్టె వలన మాత్రమే కాదు" అయ్యో, అప్పుడు వాడికి షాకు తగిలింది.

తరువాతసారి, వాడు కొంచెము మెత్తగా వచ్చాడు, వాడున్నాడు, "ఇప్పుడు, నీవు ఒక గొప్ప వ్యక్తివిబీ నిన్ను నీవు ఇక్కడ పైన యుంచుకొని మరియు ఒక గొప్ప వ్యక్తిగా యుండవచ్చు".

ఆయన అన్నాడు, "సాతానా, నా వెనుకకు వెళ్ళు", ఓ, అయ్యో, వాడు దేనిని కలుసుకొన్నాడో, మరియు, "నీ దేవుడైన ప్రభువును శోధించకూడదు", చూడండి, ఆయన ప్రభువైన దేవుడై యున్నాడని, ఆయన తన్నుతాను ఋజువు చేసుకొన్నాడు. "ఏలయనగా, అది ఈలాగు వ్రాయబడియున్నది, నీవు శోధించకూడదు..."

ఇప్పుడు, ఆయన ప్రభువైన దేవుడైయున్నాడని సాతాను ఎరిగి యుండక పోయినట్లైతే, "ఒక్క నిమిషము అగు, నీవు ఆ వ్యక్తి కాదు", అని చెప్పేవాడు. అయితే వాడు యేసుతో నిలిచియుండుట కంటే బాగాగా ఎరిగియున్నాడు. ఏ ఆధారముపై నిలబడాలో ఆయన ఎరిగియుండెను. ఆయన అన్నాడు, "నీ దేవుడైన ప్రభువును నీవు శోధించకూడదు". ఆయన అదే యైయున్నాడు సాతాను దానిని చెప్పుట కంటె ఎక్కువగా ఎరిగివుండవలసి యున్నది, ఏలయనగా యేసు యొక్క కార్యములు ఇది వరకే, ఆయన ప్రభువైన దేవుడైయున్నాడని ఋజువు చేయబడెను. ఇప్పుడు,

గమనించండి, పరిపూర్ణ విశ్వాసము అన్ని పరిస్థలలో ప్రవీణుడై యున్నాడు. పరిపూర్ణ విశ్వాసము అన్ని పరిస్థితులను సాదిస్తుంది. అది ఏదైనప్పటికి లెక్కకాదు, అది దానిని గెలుస్తుంది. ఇప్పుడు కొంచెము గమనించండి. నీవు దేనినైనా నమ్మినపుడు, దేనికైనా చేసినప్పుడు, మరియు నీవు ఏమి చేయుచున్నావో దాని యందు విశ్వాసమును కలిగి యున్నావు. పరిస్థితులు ఎలా యున్నప్పటికి లెక్క కాదు, అది దానితో చేయునది ఒక్కటి కూడాలేదు. చూడండి, అది ఆ పరిస్థితులను జయిస్తుంది. అది వ్యాధితో యున్న గదిలోనైనా, మరియు ఒక నిర్ణీతమైన కార్యము జరుగబోతుందని ప్రభువు బయలుపర్చి యున్నాడు. నీవు దానిని మాట్లాడి ముందుకు సాగుతావు.

"ఓ..... ఏ ప్రశ్నలు అడుగవద్దు. అది ఇదివరకే సమాప్తమైనది; ముందుకు వెళుతునే యుండుము. చూడండి? అది అన్ని పరిస్థితులను జయిస్తుంది. "మంచిది, నీవు దీనిని చేసినట్లైతే, పలానా పలానా వారు దానిని చేయబోవుచున్నారు...." అది... చూడండి, దానిని పరిష్కరిస్తాడని విశ్వాసము నమ్ముతుంది. ఆయన దానిని ఎలా చేయబోవుచున్నాడో నాకు తెలియదు. కాని ఎలాగైనా ఆయన దానిని చేస్తాడు. చూడండి? అది అన్ని పరిస్థితులను జయిస్తుంది. విశ్వాసము మరియు ప్రేమ బంధువులై యున్నవి, కారణమేమనగా నీవు ప్రేమను ఎకలిగియుండనిదే విశ్వాసమును కలిగి యుండలేవు, కారణమే మనగా నీ విశ్వాసము దేవుని యందున్నది. ఆయనే ప్రేమకు సారమైయున్నాడు. విశ్వాసము మరియు ప్రేమ కలసి పనిచేస్తాయి.

కాబట్టి ఒక మనిషి విశ్వాసము ద్వారా జీవిస్తూ మరియు విశ్వాసము ద్వారా నడుస్తున్నప్పుడు, నా భావము నిజమైన సారముతో నడుస్తున్నప్పుడు, అతడు పూర్ని ప్రపంచము నుండి వేరు చేయబడినవాడై, క్రీస్తులో ఒక నూతన సృష్టిగా మారతాడు. అక్కడ, ఇప్పుడు మీరు వధువు పదార్థము లోనికి వెళుతున్నారు. మీరు చూడండి, చూడండి? ఇప్పుడు నీవు ఎత్తబడు స్థితిలోనికి వస్తున్నావు. దానిభావము, అది మనలో ప్రతి ఒక్కరికి, సంఘ కాపరియే కాదు, పెద్దలు, ధర్మకర్తలు, దాని భావము సంఘమునకు ప్రతి వ్యక్తి దేవునితో ఒంటరిగా ఒక ప్రపంచములో నడుస్తాడు. నీవు ఆయన రాజ్యము లోనికి బాప్తిస్మము పొందావు, మరియు అక్కడ నీవు మరియు దేవుడు తప్ప ఎవరూలేరు. చూడండి? ఆయన నీకు ఆజ్ఞలు ఇస్తాడు. నీవు వాటిని బయటకు మోస్తావు. ఆయన ఏమి చెప్పినను, అక్కడ ఎక్కడా నీకు ఒక అనుమానపు

చావులేదు, నీవు తిన్నగా ముందుకు నడుస్తావు. ప్రభువు దీనిని చెప్పినట్లైతే, ఈ ప్రపంచములో దానికి బయట నీతో మాట్లాడే వారెవ్వరూ లేరు, నీవు తిన్నగా ఆ రీతిగానే ముందుకు వెళతావు. ఇప్పుడు, నీవు పరిపూర్ణ విశ్వాసములోనికి వచ్చుచున్నావు. పరిపూర్ణమైన పరిపూర్ణత, అతి తప్పిపోదు. ఆ విశ్వాసము ఎన్నడూ తప్పిపోదు. అవును, అతడు తన పరిపూర్ణమైన విశ్వాసముతో వారికి ఒక మర్మముగా యుంటాడు, కాబట్టి ఇప్పుడును అది అలాగున యున్నది. పరిపూర్ణ విశ్వాసము గలవారు ఇతరులకు ఒక మర్మముగా యుంటారు.

మనము అపవాదిని ఎదిరించాలని నేర్పబడ్డాము, వాడు మన యొద్ద నుండి పారిపోతాడు. ఇప్పుడు, "ఎదిరించుట", అనగా "వాడిని క్రిందికి విసిరి వేయుటయే, వాడిని ఎదిరించుము, అదేమనమగా, వాడినుండి దూరముగా నడిచి వెళ్లి పొమ్ము. దేవుడు ఒక ప్రత్యేక విషయాన్ని చెప్పాడు, వాడు ఏమి చెప్పుటకు ప్రయత్నించినను లెక్కకాదు, నీవు కనీసము వాడి మాట వినవద్దు. ఆత్మ చెప్పేవాటికి తప్ప, మరి దేనికైనను నీ చెవులు చెవిటిగా యున్నవి. చూడండి? "చెవి గలవాడు (వినువాడు), సంఘములతో ఆత్మ ఏమి చెప్పుచున్నాడో చూడండి". వినుచున్న కొయ్యను కలిగినవాడు, సంఘములతో ఆత్మ ఏమి చెపుతుందో పట్టుకొంటాడు. చూడండి? "ఆది కాండము 22:17లో, దేవుడు అబ్రహాముకు వాగ్దానము చేశాడు.... నీ సంతతివారు తమ శత్రువు యొక్క గనిని స్వాధీన పర్చుకొంటారు".

ఒక దినమున దాని వెంబడి, అబ్రహాము యొక్క రాజ సంతానము వచ్చింది, యేసు క్రీస్తు, దేవుని కుమారుడు, విశ్వాసమును బట్టి అబ్రహాము యొక్క సంతానము, ఇస్సాకు ద్వారా కాదు, సహజ సంతానము కాదు. వారు వారి భాగమును నిర్వర్తించారు. కాని ఇక్కడ సహజముగా జన్మించని ఒకరు వచ్చారు. లైంగిక వాంఛ ద్వారా ఎన్నడూ ఆయన రాలేదు. ఆయన కన్యకకు జన్మించుట ద్వారా వచ్చాడు, దేవుని యొక్క కుమారుడు, అబ్రహాము యొక్క సంతానము. ఈయన ఎలాటి గొప్ప వ్యక్తి యైయున్నాడు. ఇతర సహజమైన వారు, సహజమైన పుట్టుక ద్వారా వచ్చారు, ఈ మనిషి కన్యకకు పుట్టాడు. ఆయన భూమి మీదకు వచ్చినపుడు ఏమి చేశాడు? సాతాను కలిగియున్న ప్రతి శత్రువును ఆయన జయించాడు. ఆయన సమస్తమును జయించాడు.

ఆయన ఏమి చేసియున్నాడు? ఆయన వ్యాధిని జయించియున్నాడు. ఆయన చుట్టూ ఏ వ్యాధీయుండదు. అది ఏ వ్యాధియై యున్నప్పటికీ, ఆయన జయించాడు. ఆయన దానిని జయించిన తరువాత ఏమిచేశాడు? ఆయన మనకు తాళపు చెవులనిచ్చాడు (ఆమెన్), "మీరు భూమి మీద వేటిని భంధిస్తారో నేను వాటిని పరలోకమాలో భంధిస్తాను". ఇంకా శోధన, మనవలె ప్రతి విధముగా ఆయన శోధించబడ్డాడు. ఆయన ఏమి " చేశాడు? ఆయన దానిని జయించాడు. ఆయన మనకు ఏమి చెప్పాడు? "అపవాధిని ఎదురించుడి, వాడు మీ యొద్ద నుండి పారిపోతాడు". ఆయన మన కొరకు రోగమును జయించాడు. మనకొరకు ఆయన శోధనను జయించాడు, తలుపులను పగుల గొట్టి శోధకుడి నుండి తాళములను లాగుకొన్నాడు, మరియు వాటిని అబ్రహాము సంతానమైన విశ్వాసికి వాటిని అప్పగించియున్నాడు. మరియు అన్నాడు. "వాడు నిన్ను శోధించినట్లైతే, వాడిని ఎదిరించుము, వాడు మీ యొద్ద నుండి పారిపోతాడు". ఓ, అయ్యో, వాడిని ఎదిరించండి.

ఆయన మరణమును పాతాళమును రెంటిని జయించియున్నాడు. ఆయన మూడవ దినమున తిరిగిలేచి, "నేను జయించియున్నాను. నేను జీవించు చున్నందున మీరునూ జీవిస్తారు". అని చెప్పుచున్నాడు. ఓ, ఎలాంటి వాగ్దానము. అది అబ్రహాము యొక్క సంతానమై యున్నది. ఆయన సమాధిని జయించి, మననీతీకరణము కొరకు మూడవ దినమున తిరిగి లేచియున్నాడు. ఎ ఆయన తిరిగి లేచునపుడు ఆయనే మన నీతీకరణము యైయున్నాడు. అది మనలను ఏదిగా తయారుచేస్తుంది? ఆయన రోగమును జయించియున్నాడు, ఆయన మరణమును జయించియున్నాడు, ఆయన పాతాళమును జయించియున్నాడు. ఆయన సమాధిని జయించియున్నాడు, ఆయన శోధనను జయించియున్నాడు.

ఓ, మనలను ప్రేమించి మన కొరకు ప్రాణమిచ్చిన ఆయన ద్వారా మనము అత్యధికమైన విజయమును పొందుచున్నాము (రోమా 8:37), అబ్రహాము యొక్క రాజు సంతానమై యుండి, ఆయన లోయున్న అదే ఆత్మను మనము కలిగియున్నాము. మనము అత్యధికమైన జయశాలురము, ప్రతి గవిని మన కొరకు స్వాధీనపర్చబడింది.

రోగము స్వాధీన పర్చబడింది, పాతాళము జయించబడింది, సమాధి జయించబడింది, సమస్తమూ జయించబడింది, ఆయన కృప ద్వారా మనము తాళపు చెవులను కలిగి యున్నాము. నీవు తాళపు కప్పలో దానిని గ్రుచ్చి, "నేను యేసు క్రీస్తు నామములో వస్తున్నాను, అని చెప్పుటకు భయపడుచున్నావా? నా నామమున తండ్రిని దేనినైనను అడుగుము. నేను ఆయనను ప్రేమిస్తాను".

"పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి, విమోచనా దినము వరకు మీరు ఆయన యందు ముద్రించబడియున్నారు". వచ్చే ఉజ్జీవము వరకు కాదు, మీ విమోచనా దినము వరకు (ఎఫెసీ 4:30). దానిలోనికి బాప్తిస్మము పొందిన వారమై. 1 కొరింధీ 12:13 ప్రకారము, మరియు ఎఆయన యందు సర్వపరిపూర్ణత యున్నది, ఏ పాపము ఆయనలో గుర్తించబడదు. "దేవుని. మూలముగా పుట్టినవాడు పాపము చేయడు, దేవుని యొక్క బీజము అతనిలో యున్నందున అతడు పాపము చేయజాలడు". (1 యోహాను 3:8) అక్కడ ఆనవాలు యుండగా, ఆయన ఏలాగు ఆనవాలు, అతడు అంగీకరించబడి యున్నాడని గురుతైయున్నది.

మంచిది, నీవంటావు "నేను పాపము చేస్తాను, అప్పుడు నీవు ఎన్నడూ ఆనవాలున కలిగియుండ లేదు. చూడు? ఆసవాలు అడ్డుగోడయైయున్నది, వెల చెల్లించబడినదని అది చూపుతుంది. అది సాతాను నీకు ఇచ్చుటకు ప్రయత్నిస్తుంది... దానిని కొంచెము ఆలోచించు. సాతాను ఏదైనా రోగమును, ఇంకా దేనికైనా నీకు అప్పగించుటకు ప్రయత్నించినట్లైతే, ఏమి చేయాలో నీకు తెలుసా? వాడికి ఆనవాలును చూపుము. నిశ్చయముగా, రోగము క్రైస్తవుని తాకుతుంది. వాడికి నీ యొక్క ఆనవాలును చూపుము, మరియు నీవు ఒక కొనబడిన ఉత్పత్తి యైయున్నావని వాడికి ఋజువు చేయుము. "అపవాదిని ఎదిరించుడి, వాడు మీ యొద్ద నుండి పారిపోవును". (యాకోబు 4:7). ఆయన వాక్యము నందలి కదిలించబడని నీ విశ్వాసముపై ఆనవాలును పట్టుకొని యుండుము. దేవుడు ఒకసారి ఇంద్రధనస్సును, ఒక ఆనవాలుగా ఇచ్చియున్నాడు. ఆయన ఎన్నటికి దానికి నమ్మకముగా నిలిచియున్నాడు. ఆయన నిలబడలేదా? ఇంకను ఆయన దానిని చేయును. ఈ వేల సంవత్సరము లన్నియూ, ఆయన ఎన్నడూ, ఒక్కసారి, అది చూపునదేమనగా 'ఆయన ఆనవాలులను గౌరవించుటలో ఎన్నడూ, ఎప్పుడు తప్పి పోలేదు. ఆయన ఆ ఆనవాలులకు నమ్మకముగా యున్నాడు. ఒక పదివేల సంవత్సరముల వరకు యేసు రాకపోయినా

నేను ఎ లెక్కచెయ్యను, నీవు ఆనవాలును కలిగియున్నావు, ఆయన ఇంకనూ దానిని గౌరవించవలసియున్నాడు. ఎన్ని విషయములు మారినను లెక్కకాదు, అది ఏమై యున్నప్పటికీ, ఆయన తప్పక ఆ ఆనవాలును గౌరవించవలసియున్నది. ఆయన దానిని గౌరవిస్తానని చెప్పాడు. మంచిది. ప్రతి అవిశ్వాసపు సిద్ధాంతముపై, దేశములోను మరియు ప్రపంచముతోనూ, దేవుడు అనుగ్రహించిన విశ్వాసముపై, ఆనవాలును మనము ప్రదర్శించవలెనని దేవుడు ఎదురుచూస్తున్నాడు. అదే నమ్మిన వారి వలన, విశ్వాసులను ఈ అద్భుతములు మరియు సూచక క్రియలు వెంబడించును. మరియు ఈ ఆనవాలుకు నమ్మకముగా యుండుము, ఆనవాలు, జీవమును లోపల కలిగిన వారమై ప్రయాణపు చార్జీ చెల్లించబడియున్నదని, మనము పునరుద్ధానమునకు అంగీకరించబడియున్నామని, అది చూపుతుంది.

Reference:

"Communion" (Vol. 10 No1, Jeffersonville), par 108-1111;

"The Greatest Battle | Ever Fought", pg. 54/ "Perfect Faith", par 114-125; "The Patriarch Adraham" | (Vol.22No.7), par. 61-65 / The Token" (Vol.19 No. 12, Dallas), par. 147-151

Spiritual Building - Stone No. 110 (Updated 2016) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg. | Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order- Doctrine",pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G.Konduru,

Krishna Dist, A.P.,Pin -521 230. Cell: 7337055758